హైవేల ప్రధాన కూడలి దేవరపల్లి

- ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే
- దూరం 162 కిలోమీటర్లు
- కేటాయింపు రూ.2200 కోట్లు

దేవరపల్లి: నిన్నమొన్నటి వరకూ దేవరపల్లి సాధారణ జంక్షన్. ఇప్పుడది మూడు నేషనల్ హైవేల జంక్షన్‌గా కొత్త రూపును సంతరించుకుంటోంది. ఈ మూడు ప్రధాన నేషనల్ హైవేలు దేవరపల్లిని తాకుతున్నాయి. ఇప్పటికే రెండు నేషనల్ హైవేల నిర్మాణం పూర్తికాగా, మూడోదైన గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కాబోతుంది. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకూ 162 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి నేషనల్ హైవే మంత్రిత్వ శాఖ రూ.2200 కోట్లు మంజూరు చేసింది. రూ.1825 కోట్ల వ్యయంతో 170 కిలోమీటర్ల పొడవైన గుండుగొలను-కొవ్వూరు నేషనల్ హైవే నిర్మాణం పూర్తవగా, రెండేళ్లుగా హైవేపై రాకపోకలు జరుగుతున్నాయి. ఈ హైవేలో సుమారు 45 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేశారు. తల్లాడ-దేవరపల్లి నేషనల్ హైవే నిర్మాణానికి దేవరపల్లి-జీలుగుమిల్లి మధ్య రూ.98 కోట్లు మంజూరవగా, మొదటి విడతగా రూ.110 కోట్ల వ్యయంతో దేవరపల్లి నుంచి జీలుగుమిల్లి వరకూ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. డబుల్ లైన్ రహదారిగా ఏర్పాటు చేశారు. ఈ రహదారి దేవరపల్లి శివారున గుండుగొలను-కొవ్వూరు నేషనల్ హైవేను క్రాస్ చేస్తుంది. దీనికి కూత వేటు దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఇదే రహదారిలో కలుస్తుంది.

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో 72 కిలో మీటర్లు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 72 కిలోమీటర్ల పొడవునా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోంది. దీనికోసం ప్రభుత్వం 1100 ఎకరాలను రైతుల నుంచి సేకరించి 95 శాతం పరిహారం చెల్లించింది. నాలుగు లేన్లుగా హైవే నిర్మాణం చేయనున్నారు. హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్లు ఉండవు. డైరెక్ట్‌గా నాలుగు వరుసల రహదారి ఏర్పాటు చేస్తారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో చింతలపూడి సమీపంలోని రేచర్ల వద్ద నుంచి హైవే పనులు ప్రారంభమవుతాయి. అక్కడ నుంచి టి.నర్సాపురం, వేపుగుంట, గుర్వాయగూడెం, బొర్రంపాలెం, మీదుగా జంగారెడ్డిగూడెం వద్ద మద్ది ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఎర్ర కాలువ మీదుగా కొయ్యలగూడెం మండలం రాజవరం, యర్రంపేట, దేవరపల్లి మండలం యాదవోలు, చిన్నాయగూడెం, గోపాలపురం మండలం వాదాలకుంట, వెదుళ్లకుంట గ్రామాల మీదుగా దేవరపల్లి వద్ద గుండుగొలను-కొవ్వూరు హైవేలో కలుస్తుంది. 72 కిలోమీటర్ల హైవే నిర్మాణానికి రూ.2,200 కోట్లు మంజూరయ్యాయి. జంగారెడ్డిగూడెం వద్ద పుట్లగట్లగూడెం-గుర్వాయగూడెం వద్ద జంక్షన్ ఏర్పాటు చేస్తున్నారు. హైవే నిర్మాణం వల్ల దేవరపల్లి-హైదరాబాద్ మధ్య దూరం 50 కిలోమీటర్లు తగ్గుతుంది.



దేవరపల్లి మీదుగా నిర్మించిన గుండుగొలను-కొవ్వూరు నేషనల్ హైవే



తల్లాడ-దేవరపల్లి నేషనల్ హైవే

మెరుగుపడిన రవాణా రంగం



దేవరపల్లి మీదుగా మూడు ప్రధాన జాతీయ రహదారులు నిర్మాణం చేయడం వల్ల రవాణా రంగం మెరుగుపడింది. కొవ్వూరు-గుండుగొలను (ఎన్‌హెచ్ 16), దేవరపల్లి-తల్లాడ (316డి) జాతీయ రహదారి, కొత్తగా ఖమ్మం నుంచి దేవరపల్లికి 162 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ జాతీయరహదారి నిర్మాణం జరుగుతుంది. జాతీయరహదారుల వల్ల ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే భూముల ధర ఊహించని విధంగా పెరిగాయి. ఎకరం రూ.2 కోటి పైగా పలుకుతుంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కృషి వల్ల జాతీయరహదారుల నిర్మాణం శరవేగంగా జరిగాయి. పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

– తలారి వెంకట్రావు, ఎమ్మెల్యే, గోపాలపురం

వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన రవాణా

మూడు నేషనల్ హైవేల వల్ల మెట్ట ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. పండించిన పంటలను దూరప్రాంతాల్లోని మార్కెట్లకు రవాణా చేయడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. నేషనల్ హైవేల నిర్మాణంతో భూముల ధరలు పెరిగాయి. 2003-04లో ఎకరం భూమి రూ.40,000 నుంచి రూ. 50,000 ధర ఉండగా, ప్రస్తుతం రూ.2 కోట్లు నుంచి రూ. 3 కోట్లు పలుకుతున్నాయి. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందారు. హైవేల నిర్మాణంతో పలు పరిశ్రమల నిర్మాణం జరుగుతోంది. హైవేలకు ఆనుకుని పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు.

క్లుప్తంగా

పట్టుబడిన సారా, మద్యం నాశనం



ప్రక్కిలంక సమీపంలో గోదావరి గట్టు వద్ద మద్య సీసాలను నాశనం చేస్తున్న అధికారులు

తాళ్లపూడి: 2020 సంవత్సరం నుంచి వివిధ కేసుల్లో పట్టుబడిన 329.5 లీటర్ల సారాను, 180 మిల్లీ లీటర్ల పరిమాణం గల 231 మద్యం సీసాలను ఆదివారం ప్రక్కిలంకలోని గోదావరి లంక వద్ద స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) పోలీసులు నాశనం చేశారు. భూమిలో గొయ్యి తీసి, సారా, మద్యం అందులో వేసి నాశనం చేసినట్టు సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాళ్లపూడి ఎస్సై కె.వెంకటరమణ, ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో తామీ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. అక్రమంగా సారా తయారు చేసినా, మద్యం విక్రయించినా చర్యలు తీసుకుంటామని ప్రసాద్ హెచ్చరించారు.

పేకాడుతున్న తొమ్మిది మంది అరెస్టు

గోపాలపురం: మండలంలోని వేళ్ల చింతలగూడెం గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్టు స్థానిక ఎస్సై కె.సతీష్ కుమార్ ఆదివారం విలేకరులకు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.13,400 నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. కాగా ప్రభుత్వ అనుమతులు లేకుండా దీపావళి మందుగుండు సామగ్రి దుకాణాలను ఏర్పాటు చేయడం నేరమని ఎస్సై కె. రవికుమార్ హెచ్చరించారు. అనుమతులు తీసుకున్న దుకాణాలు వారు కూడా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి షాపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులు

నిడదవోలు: రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ళ రాంబాబు, కొత్తపల్లి నాగేశ్వరరావు, గొన్నాబత్తుల రామారావు, పొన్నా సుబ్రహ్మణ్యశర్మ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధనలు

నిడదవోలు రూరల్: దేవీ నవరాత్ర ఉత్సవాలు ముగిసిన సందర్భంగా మండలంలోని గోపవరంలోని గుబ్బాలమ్మ, సమిశ్రగూడెంలోని పుంతలో ముసలమ్మ ఆలయాల వద్ద ఆదివారం భారీఎత్తున అన్నసమారాధనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రు గ్రామ ఆదర్శనగర్‌లో కొలువైన కనకదుర్గమ్మ ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన నిర్వహించారు. అలాగే ఉండ్రాజవరం గ్రామంలోని లింగాలపేటలో గోగులమ్మ ఆలయం వద్ద, చివటం గ్రామంలోని పద్దాల వెంకమ్మ ఆలయం వద్ద అన్న సమారాధనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

శభాష్ వలంటీర్



కపిలేశ్వరపురం వెళ్లి ప్రఖ్య వెంకట రామకృష్ణకు పింఛను అందిస్తున్న వలంటీర్ తీర్థాల సుజాత

నిడదవోలు: పట్టణంలోని రెండో వార్డులో నివాసం ఉంటున్న ప్రఖ్య వెంకట రామకృష్ణ అనే 70 ఏళ్ల వృద్ధుడికి ఇటీవల పక్షవాతం వచ్చింది. దీంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం గ్రామంలోని తన కుటుంబ సభ్యుల వద్ద ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీరు తీర్థాల సుజాత తన సొంత ఖర్చులతో ఆదివారం కపిలేశ్వరపురం వెళ్లి వృద్ధుడు వెంకట రామకృష్ణకు పక్షవాతం పింఛను కింద మంజూరైన రూ.5 వేలు అందజేశారు.వలంటీర్ సుజాతను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, కౌన్సిలర్ ఆలమూరి భారతి అభినందించారు.

నేడు హోం మంత్రి పర్యటన

కొవ్వూరు: రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో నిర్వహించే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు. నియోజకవర్గంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. అనంతరం సాయంత్రం కాకినాడ రూరల్ మండలంలో సర్పవరం జంక్షన్‌లో నిర్వహించే వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొంటారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసమే సురక్ష

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- నల్లజర్లలో ప్రత్యేక వైద్య శిబిరం

నల్లజర్ల: ఆరోగ్యవంతమైన సమాజం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మొదలు పెట్టారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ముగిశాయి. అయినప్పటికీ స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆదివారం నల్లజర్లలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ పల్లి జ్యోతి, వైస్ ఎంపీపీ ఆరుగొల్లు మణి, ఎంపీటీసీ సభ్యురాలు మేట్ల వెంకటలక్ష్మి ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వెంకట్రావు ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ శిబిరంలో వైద్యులు 470 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కొయ్యలగూడెం ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన కొల్లూరు లక్ష్మణ్ (గుండె వైద్య నిపుణుడు), నాగవెంకట గణేష్ (ఆర్థోపెడిక్), భాగ్యలక్ష్మి (గైనకాలజిస్ట్),విజేత (గైనకాలజిస్ట్), కె.చక్రపాణి(పిల్లల వైద్యనిపుణుడు), సాయితేజ (క్రిటికల్ కేర్), సతీష్ (జనరల్ మెడిసిన్)జీయస్ గాయత్రీరావు (ప్రసూతి వైద్యనిపుణులు), పీహెచ్‌సీ డాక్టర్లు తెల్లం గంగాధరరావు, సిరాజుద్దీన్‌లు వైద్య సేవలు అందించారు. ఎమ్మెల్యేతో పాటు సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, నాయకులు ముప్పిడి వెంకటరత్నం, మద్దిపాటి ప్రసాద్, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, గగ్గర శ్రీనివాస్, పల్లి సుబ్బారావు, వార్డు సభ్యుడు లక్ష్మణరావు పాల్గొన్నారు.



నల్లజర్లలో సురక్ష శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

పాలవెల్లువపై సహకార సంఘాలకు అవగాహన

తాళ్లపూడి: జగనన్న పాలవెల్లువ పథకంపై సహకార మహిళా సంఘాల సభ్యులకు ఆదివారం మండలంలోని అన్నదేవరపేట ఆర్‌బీకే -2 వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ సహకారశాఖ, డీసీసీబీ, కాకినాడ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కో -ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశుపోషణ, అధిక పాల ఉత్పత్తి, పాలనాణ్యత వంటి అంశాలపై మహిళా పాడి రైతులకు వివరించారు. సమావేశానికి హాజరైన సహకార సంఘాల రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ మాట్లాడుతూ సక్రమంగా పాల నాణ్యత పరీక్ష జరగాలని, నాణ్యతను బట్టి ధర నమోదు చెయ్యాలని,.పాల ధర చెల్లింపులో వ్యత్యాసం లేకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, సహకార సంఘ అధికారులు బెజవాడ శ్రీనివాసు, చంద్రసుధ, డీసీసీబీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ ఆకుల వీర్రాజు, సీసీ డీవీ సూర్యం, సొసైటీ కార్యదర్శి పి శ్రీనివాస్, గోపాలపురం, తాళ్లపూడి పశువైద్యాధికారులు సంఘల పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోలాహలంగా పూర్వ విద్యార్థుల భేటీ

కొవ్వూరు: పశివేదలలోని ఆలపాటి బులి గురవయ్య జెడ్పీ హైస్కూల్ 1985-86 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాలలో నిర్వహించారు. ఇదే పాఠశాలలో చదువుకుని స్థిరపడిన బాల సాహిత్య పురస్కార్ గ్రహీత కనగంటి అనసూర్య, శాస్త్రవేత్త సంక్రాంతి శ్రీనివాస్‌లతో పాటు అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన పలువురు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఉల్లాసంగా గడిపారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ముప్పరాజు శ్రీనివాసరావు, టీవీ బాబూరావు, ఉండవల్లి ప్రకాష్, వేగి సత్యనారాయణ, ఉండవల్లి ప్రసాద్, గారపాటి వంశీ, గెల్లా శ్రీనివాస్, దున్నా బ్రహ్మానందం ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పశివేదలలో 1985-86 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మంగరాజు

నల్లజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సామాజిక న్యాయం సాకారం అయ్యిందని, దీనిని కొనసాగించేందుకు 2024 సాధారణ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు ప్రజలను కోరారు. నల్లజర్లలోని కొయ్యలగూడెం రహదారిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు ఎస్సీ,ఎస్టీలకు గత నాలుగున్నరేళ్లలో అందిన సామాజిక న్యాయాన్ని ఈ సందర్భంగా వివరించారు. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవన ప్రమాణాలు పెంచారన్నారు. అంబేడ్కర్,జ్యోతీరావు పూలే కలిపితే సీఎం జగన్ అని అన్నారు. ఈనెల 8న పాలకొల్లులో నిర్వహించే జగనన్న సామాజిక సాధికారత యాత్రలో దళిత ప్రజా సంఘాలు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో జి.స్వరూపరాణి, వి.అమర్‌దాస్, రాంబాబు, సునీల్ బాబు పాల్గొన్నారు.

క్రీడాకారుల భోజన వసతికి ఆర్థిక సాయం

నిడదవోలు: పట్టణంలో త్వరలో నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్‌లో క్రీడాకారుల భోజన వసతి నిమిత్తం నిడదవోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రంగా వెంకటేశ్వరరావు ఆదివారం రూ.15 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. స్థానిక సెయింట్ ఆంబ్రోస్ హైస్కూల్ మైదానంలో 67వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల బాలబాలికల అండర్ -19 కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, కోశాధికారి పూసరపు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ షేక్ వజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల నిర్వాహకులకు నగదు అందజేస్తున్న లయన్ రంగా వెంకటేశ్వరరావు

'మానవత' ఆర్థిక సహాయం

గోపాలపురం: మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గుమ్మడి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం. పరిస్థితిని గమనించిన మానవత సంస్థ మండల శాఖ సభ్యులు ఆదివారం రాజు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు ఎస్. రామచంద్రారెడ్డి ఆదేశాల ప్రకారం ఆర్థిక సహాయం అందించినట్లు సభ్యులు బూసి మురళి, పెనుగొండ బాలాజీ, రాధాకృష్ణ, నాగరాజు పేర్కొన్నారు.

నేడు పాలంగిలో గడప గడపకూ..

ఉండ్రాజవరం: మండలంలోని పాలంగి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు పాల్గొంటారని ఆయన కార్యాలయ వర్గాలు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

జోరుగా ఓటర్ల సవరణ ప్రక్రియ

- పరిశీలించిన అధికారులు
- తొలగింపు, సవరణ, కొత్త ఓట్ల నమోదు కోసం భారీగా దరఖాస్తులు



ఉండ్రాజవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నిడదవోలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఝాన్సీరాణి

నల్లజర్ల: కొత్త ఓటర్ల నమోదుపై బీఎల్‌ఓలు దృష్టి సారించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట సుధాకర్ సూచించారు. ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని మండలంలోని పోతవరంలో ఆదివారం ఆయన తహసీల్దార్ కిశోర్‌కుమార్‌తో కలసి పర్యవేక్షించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం విద్యాసంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తహసీల్దారు కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఆదివారం మండలంలో 66 పోలింగ్ కేంద్రాలలో 289 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు. కొత్త ఓటు కోసం 164, తొలగింపు కోసం 40, సవరణ కోసం 85 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు.ఆధార్‌తో ఓటును అను సంధానం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు, ఎలక్షన్ ఆపరేటర్ కె.యోహాను తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం వంటిది

ఉండ్రాజవరం: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం వంటిదని నిడదవోలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) ఎం.ఝాన్సీరాణి అన్నారు. మండలంలోని ఉండ్రాజవరం, తాడిపర్రు తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 58 పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ ఓటర్ నమోదు డ్రైవ్‌లు నిర్వహించామన్నారు. అలాగే మండలంలోని కె.సావరం, పాలంగి, మోర్త, దమ్మెన్ను తదితర గ్రామాల పోలింగ్ స్టేషన్లను తహసీల్దార్ జి.కనకరాజు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె.పద్మావతి, ఆయా కేంద్రాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పెరవలి: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచనల ప్రకారం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు, కొత్త ఓటర్ల చేర్పునకు చర్యలు తీసుకుంటున్నాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నిడదవోలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం ఝాన్సీరాణి అన్నారు. మండలంలో కాపవరంలో నిర్వహించిన ఓటరు నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: ప్రతి పోలింగ్ బూత్‌లోనూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేలా బీఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని తహసీల్దార్ ఎం.గంగరాజు సూచించారు. మండలంలోని సమిశ్రగూడెం, గోపవరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు, శాశ్వత వలసల తదితరాలను గుర్తించి తొలగించాలన్నారు. దీంతో పాటు గ్రామంలో నివాసం ఉండి 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీఆర్వో ఎం.వెంకట్రావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

నిడదవోలు: నియోజకవర్గంలోని నిడదవోలు మున్సిపాలిటీతో పాటు నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో ఆదివారం ఓటరు నమోదు కార్యక్రమం జరిగింది. పట్టణంలోని ఓటరు నమోదు శిబిరాలను తహసీల్దారు ఎం.గంగరాజు తనిఖీ చేశారు. బీఎల్వోలు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించారు.



పోతవరంలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట సుధాకర్, తహసీల్దారు కిశోర్‌కుమార్

చాగల్లు మండలంలో 519 దరఖాస్తులు

చాగల్లు: ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన ఓటర్ ప్రత్యేక నమోదు ప్రక్రియలో మండలంలో 519 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. ఫారం 6- 264, ఫారం7-63, ఫారం 8-192 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. మండలంలో 50 పోలింగ్ కేంద్రాల్లోను బీఎల్‌వోలు దరఖాస్తులు స్వీకరించారన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బి.రాంప్రసాద్, తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి మండలంలో ఆదివారం పర్యటించారు.ఆయా కేంద్రాలను తనిఖీ చేసి ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించారు.

దేవరపల్లి మండలంలో 357

దేవరపల్లి: శని, ఆదివారాలు మండలంలోని 67 పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. ఓటర్ల నమోదు, తొలగింపులు, చేర్పులు, ఆధార్ నమోదు నిర్వహించారు. బీఎల్‌ఓలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ శిబిరం వద్ద నమోదు ప్రక్రియ నిర్వహించారు. ఓటర్ల నమోదు ప్రక్రియను తహసీల్దార్ ఎం.రామకృష్ణ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 357 మంది కొత్తగా ఓట హక్కుకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. మరణించిన, గ్రామాంతరం వెళ్లిన 37 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దడానికి 133, ఆధార్ అనుసంధానానికి 9 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గణపవరం బ్రాంచ్, ఏలూరు జిల్లా

స్వాధీనత ప్రకటన (APPENDIX-IV)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ననుసరించి) (స్థిరాస్తి కొరకు)

[illegible]

1. ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ బొల్నలి నాగ సురేష్‌బాబు, తండ్రి : ఆదినారాయణ, ఇంటి నెం.14-9-15/1, [illegible] భీమవరం [illegible] ప.గో.జిల్లా-534198 కెసిసి లోన్ ఖాతా నెం. 36570743835
డిమాండ్ నోటీసు తేది : 28.09.2022. స్వాధీనత తేది : 04-11-2023
బకాయి మొత్తం : లోన్ ఖాతా నెం. 36570743835 కు చెందిన తేది.16-09-2023 నాటికి రూ.20,24,350/- [illegible] + వడ్డీ, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు [illegible] ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి.
తనఖాలో ఉన్న ఆస్థి వివరములు : ఐటమ్ నెం.1 : [illegible] ఐటమ్ నెం.2 : [illegible] ఐటమ్ నెం.1 & 2 ల యొక్క మొత్తం విస్తీర్ణం ఎ.2.61 – 0.78 సెంట్లు = ఎ.3.39 సెంట్లు [illegible]

2. ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ నంద్యాల సాంబశివ రాజు, తండ్రి : సత్య నారాయణ రాజు, ఇంటి నెం.6-354/2. [illegible] గణపవరం మండలము, ఏలూరు జిల్లా మరియు వారి హామీదారు : శ్రీమతి నంద్యాల శ్రీదేవి, భర్త : సాంబశివ రాజు, ఇంటి నెం.6-354/2, [illegible] గణపవరం మండలం, ఏలూరు జిల్లా. కెసిసి లోన్ ఖాతా నెం.35826432003
డిమాండ్ నోటీసు తేది : 20.06.2023. స్వాధీనత తేది : 31-10-2023
బకాయి మొత్తం : లోన్ ఖాతా నెం.35826432003 కు చెందిన తేది.19-06-2023 నాటికి రూ.20,93,669/- [illegible] + వడ్డీ, [illegible] మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి.

3. ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ [illegible] బాలాజీ రామరాజు, తండ్రి : బంగార్రాజు, డి.నెం.4-12-3ఏ, 15వ వార్డు, [illegible] ప.గో.జిల్లా-534101 మరియు వారి హామీదారు : శ్రీమతి నంద్యాల శ్రీదేవి, భర్త : సాంబశివ రాజు, ఇంటి నెం.6-354/2, [illegible] గణపవరం, గణపవరం మండలం, ఏలూరు జిల్లా. కెసిసి లోన్ ఖాతా నెం.35832689415
డిమాండ్ నోటీసు తేది : 20.06.2023. స్వాధీనత తేది : 31-10-2023
బకాయి మొత్తం : లోన్ ఖాతా నెం.35832689415 కు చెందిన తేది.19-06-2023 నాటికి రూ.17,71,911/- [illegible] + వడ్డీ, [illegible] మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి.
తనఖాలో ఉన్న ఆస్థి వివరములు : [illegible] నెం.4738/2002 ప్రకారం : [illegible]

4. ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : (1.) శ్రీమతి నంద్యాల శ్రీదేవి, భర్త : సాంబశివ రాజు, ఇంటి నెం.6-354/2, [illegible] ఏలూరు జిల్లా-534198. (2.) శ్రీ నంద్యాల సాంబశివ రాజు, తండ్రి : సత్య నారాయణ రాజు, [illegible] ఏలూరు జిల్లా-534198. కెసిసి లోన్ ఖాతా నెం. 36569621628
డిమాండ్ నోటీసు తేది : 20.06.2023. స్వాధీనత తేది : 31-10-2023
బకాయి మొత్తం : లోన్ ఖాతా నెం.36569621628 కు చెందిన తేది.19-06-2023 నాటికి రూ.24,71,597/- [illegible] + వడ్డీ, [illegible] మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి.
తనఖాలో ఉన్న ఆస్థి వివరములు : [illegible]

తేది : 04.11.2023, ప్రదేశం : గణపవరం సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్, గణపవరం